క్లుప్తంగా

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



నర్మెట: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను పాటించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షం కార్యక్రమాల్లో భాగంగా మండలకేంద్రంలోని రోడ్లు, పంచాలయాల ఆవరణలో పార్టీ శ్రేణులతో కలిసి పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని 12 ఏళ్ల ప్రజారంజక పాలనలో పలు సంస్కరణలతో దేశాన్ని అగ్రగామిగా నిలిపారని, దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో నాల్గవ స్థానంలో నిలిపారని తెలిపారు. కార్యక్రమంలో బైరగోని ఆంజనేయులు, రంగు మురళి, మెతుకు సిద్దులు, రాజబోయిన జహంగీర్, ముక్కెర సంపత్, పాతూరి నారాయణ రెడ్డి, పెండ్లి శివ, శివరాత్రి శివ తదితరులు పాల్గొన్నారు.

అన్ని చెరువులు నింపుతాం



బచ్చన్నపేట: మండలంలోని చెరువులు, కుంటలను డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సహకారంతో నింపుతామని ఆలింపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ అన్నారు. సోమవారం గ్రామ చెరువును గోదావరి జలాలతో నింపగా మత్తడి వద్ద పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరి జలాలతో ఇప్పటికే బండనాగారం, కొడవటూర్, కేసిరెడ్డిపల్లి, భోనకొల్లూర్, కట్కూర్ గ్రామాల చెరువులు, కుంటలను నింపామన్నారు. గ్రామ అధ్యక్షుడు పాకాల కరుణాకర్, మండల ఉపాధ్యక్షుడు జ్యోతి భాస్కర్, నాయకులు రాములు, పాపయ్య, కర్ణాకర్‌రెడ్డి, పరమేశ్వర్, రవీందర్ రెడ్డి, బైరయ్య, క్రాంతికుమార్, శేఖర్, సిద్దులు, పాషా, రమేశ్‌రెడ్డి, బాలయ్య, సంపత్, శ్రీకాంత్, నర్సింహులు పాల్గొన్నారు.

అమెరికాలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



దేవరుప్పుల: సప్తసముద్రాలు దాటి ఉన్నత చదువుల కోసం వెళ్లి విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ మహిళలు స్వరాష్ట్ర సంస్కృతీ, సంప్రదాయాల పరిరక్షణకు పాటుపడుతున్నారు. ఈ తరుణంలోనే అమెరికా దేశంలోని చికాగో సమీపంలో ఫియోరియో పట్టణంలో అక్కడి కాలమానం ప్రకారం సోమవారం ఎంగిలి పూల (పెత్రమాస) బతుకమ్మ ఉత్సవాలను తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆట, పాటలతో, ఇక్కడి కట్టుబాట్లకు తీసిపోకుండా సంప్రదాయాలతో ఆడారు.

ప్రధాన రహదారికి మరమ్మతు



నర్మెట: జనగామ–నర్మెట ప్రధాన రహదారిలో మండల కేంద్రానికి అతి సమీపంలోని కల్వర్టు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిని వాహనచోదకులకు ఇబ్బందికరంగా మారింది. కాగా, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాలతో డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి తన సొంత ఖర్చులతో సోమవారం కల్వర్టుపై సీసీ రోడ్డు వేయించారు. గతంలో స్థానిక ఎస్సై నైనాల నగేశ్ ప్రత్యేక శ్రద్ధతో బీటీ పోయించినా వర్షాలకు రోడ్డు కోతకు గురైంది. అధికారులు స్పందించి పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఎస్సై నైనాల నగేశ్, మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, దేవులపల్లి భాగ్యలక్ష్మి, బానోత్ బాల్‌సింగ్, కూకట్ల చంద్రమౌళి, చెవుల పరశురాములు, ప్రజ్ఞాపురం శ్రీధర్, మంకెన మోహన్ రెడ్డి, దన్నారపు వీరారెడ్డి, ఇట్టిబోయిన ప్రతాప్, తీగుళ్ళ భూపతి రెడ్డి, గొట్టె రాజశేఖర్, తుంగ యాదగిరి, శివరాత్రి మహేష్, గంగం రాజిరెడ్డి, జేరిపోతుల మధు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీనివాస్, ప్రదీప్, శివకృష్ణ, శ్రీను, రమేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

జనగామ: శ్రీ సంతోషిమాతా ఆలయం నుంచి అమ్మవారి పల్లకీసేవ



చిల్పూరు: మల్కాపూర్‌లో పూజ చేస్తున్న ఆర్‌జీ గ్రూప్ సభ్యులు



జనగామ: భవానీ మాలధారులు



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను సోమవారం భక్తులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్, తదితర సంఘాల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాలను మేళ తాళాలు, డప్పువాయిద్యాలు, డీజే సౌండ్స్ మధ్య ఊరేగించి ప్రత్యేక అలంకరణలతో ఏర్పాటు చేసిన మంటపాల్లో ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. అమ్మవారు మొదటి రోజు శ్రీ బాలా త్రిపురసుందరిగా భక్తులకు దర్శనమిచ్చింది.

– సాక్షి నెట్‌వర్క్



జనగామ: గణపతి దేవాలయంలో..



నర్మెట: యాదవ సంఘం ఆధ్వర్యంలో..



నర్మెట: వెల్దండలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమ



దేవరుప్పుల: దుర్గాదేవి అలంకరణలో చండీమాత



పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర ఆలయంలో..



జనగామ: ఉప్పలమ్మ ఆలయంలో బాలా త్రిపురసుందరి అలంకరణలో..



జనగామ రూరల్: శామీర్‌పేటలో..



జఫర్‌గఢ్‌లో: దుర్గామాతకు పూజ చేస్తున్న భక్తులు



బచ్చన్నపేట: వీఎస్‌ఆర్ నగర్‌లో..



పాలకుర్తి టౌన్: గుడివాడ చౌరస్తాలో..



స్టేషన్‌ఘన్‌పూర్: భవానీ మాలాధారణలో భక్తులు



పాలకుర్తి టౌన్: శాంతినగర్ క్రాంతి యూత్ ఆధ్వర్యంలో..



లింగాలఘణపురం మండల కేంద్రంలో..



తాటికొండలో అమ్మవారి దేవాలయంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: ఎల్లమ్మగుడి ప్రాంగణంలో..

డ్రంకెన్‌డ్రైవ్‌లో జైలు, జరిమానా

నర్మెట: మద్యం తాగి ద్విచక్ర వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ. 1,000 జరిమానా విధించినట్లు ఎస్సై నైనాల నగేశ్ సోమవారం తెలిపారు. ఈనెల 16న మండల కేంద్రంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో తరిగొప్పుల మండలం అంకుషాపురానికి చెందిన బర్ల కార్తీక్ మద్యం తాగినట్లు తేలిందన్నారు. కానిస్టేబుల్ కెంగెర్ల రమేశ్ సోమవారం కోర్టులో హాజరుపరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకట్రాం నర్సయ్య శిక్ష వేయగా సబ్‌జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపరాదని, ఏదైనా జరిగితే కుటుంబం రోడ్డున పడటంతోపాటు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోరాదని ఈ సందర్భంగా ఎస్సై సూచించారు.

అక్రమ నిర్మాణాలు చేస్తే చర్యలు

● తహసీల్దార్ వెంకటేశ్వర్లు



ఇళ్ల నిర్మాణం చేసుకున్న వారితో మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని స్టేషన్ ఘన్‌పూర్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. పాంనూర్ గ్రామంలో సర్వేనంబర్ 194లో కొందరు ఇళ్ల నిర్మాణం చేస్తున్నారనే సమాచారంతో తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణాలు చేస్తున్న వారితో మాట్లాడారు. పట్టాలు, అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టడం చట్టరీత్యానేరమన్నారు. అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న ఇళ్లను వెంటనే కూల్చివేయాలని ఆదేశించారు. కాగా, సమాచారం అందుకున్న దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు కలకోల యాదగిరి అక్కడికి చేరుకుని బాధితుల పక్షాన మాట్లాడారు. గ్రామంలోని నిరుపేద దళిత పేదలకు ఇరవై ఏళ్ల క్రితం ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందన్నారు. అయితే ఆర్థిక ఇబ్బందులతో ఇళ్ల నిర్మాణాలు చేసుకోలేదన్నారు. అర్హులైన పేదలను గుర్తించి స్థలాలు అందించాలని ఆయన అధికారులను కోరారు. అందుకు స్పందించిన తహసీల్దార్ ముందుగా అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సతీష్, పంచాయతీ కార్యదర్శి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

వెయ్యికోట్లతో అభివృద్ధి చేశా

● స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



లింగాలఘణపురం: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో కడియం

లింగాలఘణపురం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 21నెలల్లోనే నియోజకవర్గానికి రూ.1,026 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకొచ్చానని, ఇందులో ఏ ఒక్కటి అవాస్తవమైనా బాధ్యత వహిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని నెల్లుట్ల కేబీఆర్ ఫంక్షన్‌హాల్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. మరో మూడేళ్లలో రూ.2వేల కోట్ల అభివృద్ధి పనులు తీసుకొస్తానని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ శివకుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీశైలం, ఉపేందర్ తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో దేశానికే మోడల్

జఫర్‌గఢ్: సంక్షేమ పథకాల అమలులో దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తున్నదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి చెప్పారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. చేతుల మీదుగా లబ్ధిదారులకు సోమవారం సాయంత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, తహసీల్దార్ రాజేశ్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



జనగామ: జనగామ సీఐ సత్యనారాయణరెడ్డిని సోమవారం కాంగ్రెస్ నాయకులు కలిసి సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయనను కలిసి శాలు వాలతో సన్మానించారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, నాయకులు అలేటి సిద్దిరాములు, దిశ సభ్యులు బక్క శ్రీనివాస్, నామాల శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, బడికె కృష్ణస్వామి, గుండా శ్రీధర్‌రెడ్డి, ప్రకాశ్ యాదవ్, దాసరి శేఖర్ పాల్గొన్నారు.

సీఐని కలిసిన మాజీ జెడ్పీటీసీ

జనగామ నూతన సీఐ సత్యనారాయణరెడ్డిని మాజీ జెడ్పీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, రాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో కుండపోత వర్షం



ఘన్‌పూర్‌లో జలమయమైన కాలనీ



మత్తడిపోస్తున్న చెరువు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి, ఛాగల్లుతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి వరకు వర్షం కురవడంతో పలు కాలనీలు జలమయమయ్యాయి. ప్రధానంగా మున్సిపాలిటీ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్‌లో ప్రజలు అరిగోస పడ్డారు. ఘన్‌పూర్ ఎస్సీ కాలనీలోని 15, 16వ వార్డులు, బస్టాండ్ సమీపాన ఉన్న ముదిరాజ్ కాలనీలో పలువురి ఇళ్లలోకి వర్షపునీరు చేరింది. సరైన డ్రైయినేజీ సౌకర్యం లేక వర్షపునీరు, మురుగునీరు మొత్తం ఇళ్ల మధ్య నిలిచింది. కాలనీవాసులు మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన రాలేదు. దిగువ ప్రాంతాలైన 15, 16వ వార్డుల్లో పలు ఇళ్లలోని వర్షపునీరు చేరగా కాలనీవాసులు అష్టకష్టాలు పడుతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని ఆయా కాలనీల వాసులు కోరుతున్నారు.

నిండుతున్న చెరువులు

పాలకుర్తి: మండలంలో ఎండిపోయిన చెరువులు, కుంటలు కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నిండుతున్నాయి. గూడూరు. లక్ష్మీనారాయణపురం, బమ్మెర గ్రామాల్లోని చెరువులు నిండి మత్తడి పోస్తున్నాయి.

సంక్షిప్త సమాచారం

ప్రశాంతి విద్యానికేతన్ పూర్వవిద్యార్థికి ఎంబీబీఎస్ సీటు

దేవరుప్పుల: మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పూర్వ విద్యార్థి జోలం నగేశ్ నీట్ మొదటి కౌన్సిలింగ్‌లోనే ఎంబీబీఎస్ సీటు సాధించినట్లు కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాలకు చెందిన జోలం స్వరూప, పాండు కుమారుడు నగేశ్ ప్రశాంతి విద్యానికేతన్‌లో పదో తరగతిలో 10 జీపీఏ, ఇంటర్ బైపీసీలో 956, నీట్‌లో 2028 స్టేట్ ర్యాంకు సాధించి భద్రాది కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు పొందడంతో ప్రిన్సిపాల్ టి స్వప్న, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

ఎన్నిక

నర్మెట: సీపీఎం మండల కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన పండుగ రాజారాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసంధర్బంగా మండలంలోని అతగ్గత రోడ్లను అభివృద్ధి చేయాలని జనగామ–నర్మెట ప్రధాన రహదారిలోని రెండు కల్వర్టులను తక్షణం పునరుద్ధరించాలని, వేల సంఖ్యలోని కోతుల నివారణకు సత్వర చర్యలు చేపట్టాలని, ఉచిత వైద్యం విద్య అందేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు సరిపోను యూరియా అందించాలని, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న భూసమస్యలను వెంటనే పరిష్కరించాలని, పార్టీలకు అతీతంగా అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు మంజూరి చేయాలని, అంసఘటిత కార్మికులకు పీఎఫ్, ఈఎస్‌ఐ కల్పించాలని సభలో తీర్మానించారు. కార్యక్రమంలో ప్రజ్ఞాపురం నర్సింహులు, కొన్న రవిందర్, ఇరుగు కృష్ణమూర్తి, ప్రజ్ఞాపురం సిద్దులు, మామిండ్ల సిద్దయ్య, బెల్లి కొంరయ్య, బండి నాగరాజు, తుప్పుడు ప్రభాకర్, కాటబోయిన యాకయ్య, గుంటి రాజులను సభ్యులుగా ఎన్నుకున్నారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

రఘునాథపల్లి: తీసుకున్న అప్పు కోడలు ఇవ్వక పోవడంతో అత్త మనస్తాపంతో ఉరి వేసుకుని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. యాపలగడ్డతండాకు చెందిన మూడు కాళీ అనే మహిళ గ్రామ మహిళా పొదుపు సంఘంలో రూ.లక్ష అప్పుగా తీసుకుంది. ఇందులో నుంచి ఆమె పెద్ద కోడలు మమతకు రూ.50 వేలు అప్పుగా ఇచ్చింది. ఆ డబ్బులు ఇవ్వాలని ఈ నెల 19న అడగటంతో అత్తా కోడళ్ల మధ్య గొడవ చోటు చేసుకుంది. తీసుకున్న డబ్బులు ఇవ్వక పోగా.. దూషించడంతో మనస్తాపం చెందిన కాళీ ఇంట్లో ఎవరూ లేని సమయంలో రాత్రి 9 గంటల సమయంలో ఉరి వేసుకుంది. ఉరికి వేలాడుతుండగా కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మరణించింది. మృతురాలి భర్త రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపారు.

13 డొమెస్టిక్ సిలిండర్ల పట్టివేత

జనగామ రూరల్: పట్టణంలో పలు రెస్టారెంట్లు, బార్‌లలో అక్రమంగా వినియోగిస్తున్న 13 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను సోమవారం ఏఎస్‌ఓ ఇర్ఫాన్ హమ్మద్ ఖాన్ డీటీసీఎస్ ఇట్టబోయిన శ్రీనివాస్ పట్టుకుని సీజ్ చేశారు. సిలిండర్లను వీరభద్ర గ్యాస్ ఏజెన్సీ అప్పగించారు. హోటల్‌ళ్లు, బార్, రెస్టారెంట్లలో విధిగా కమర్షియల్ సిలిండర్లు మాత్రమే వినియోగించాలన్నారు.

గుట్కా, అంబర్ ప్యాకెట్ల స్వాధీనం

రఘునాథపల్లి: కిరాణా షాపులకు గుట్కా, అంబర్ ప్యాకెట్లు సరఫరా చేస్తున్న మండలంలోని పీజీతండాకు చెందిన బానోత్ శ్రీనును పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్ సోమవారం తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ నర్సయ్య సిబ్బందితో మాదారం శివారులో పెట్రోలింగ్ చేస్తుండగా శ్రీను కిరాణా షాపులకు గుట్కా, అంబర్ ప్యాకెట్లు తరలిస్తుండగా పట్టుకున్నారు. రూ.30 వేల విలువగల గుట్కా, అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైంది

జనగామ రూరల్: ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైందని స్నేహ పరపతి సంఘం అధ్యక్షుడు ఇమ్మడి జగ్గారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మహర్షి విద్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో పదోన్నతి, పదవీ విరమణ, ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడారు. నిబద్ధతతో పని చేస్తే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి కలకుంట్ల వెంకటరాజయ్య, వాసునాయక్, బిట్ల రవిశంకర్, కంసాని మధు సుధన్ పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

జనగామ రూరల్: మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు సోమవారం స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా డిస్టిక్ కోపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో పసరమడ్ల మాతాశిశు ఆస్పత్రిలో శ్రమదానం నిర్వహించారు. ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేసి డోజర్ ద్వారా పిచ్చి చెట్లను తొలగించారు. డీసీసీబీ మేనేజర్ సంతోషి మాతా, అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్ పాల్గొన్నారు.

వ్యక్తిగత నిర్మాణంతో దేశ నిర్మాణం

బచ్చన్నపేట: వ్యక్తి గత నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం సాధ్యమవుతుందని. తన కుటుంబం మాత్రమే కాకుండా సమాజ హితం కోరుతూ లక్షలాది స్వయం సేవక్‌లు త్యాగాలు చేశారని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వరంగల్ విభాగ్ కార్యవాహ గద్దె రమేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి ఇక స్వయం సేవక్ తయారు కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహ కార్యవాహ దొంతుల శేఖర్, ఖండ కార్యకారిని, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నర్మెట: మండల కేంద్రానికి చెందిన గడ్డం మల్లేశ్ (40), గడ్డం కరుణాకర్ భార్య మణికర్ణిక (32)అనారోగ్యంతో మరణించారు. కాగా, విషయం తెలుసుకున్న పార్టీ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, రాష్ట్ర నాయకుడు ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికి రూ. 5 వేల సాయంతోపాటు బియ్యం, సరుకులు అందించారు.

అభాగ్యులకు పార్టీ అండగా నిలుస్తోంది

దేవరుప్పుల: అభాగ్యులకు పార్టీ అండగా నిలుస్తోందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో కారుపోతుల భిక్షమయ్య, కడవెండిలో మల్రెడ్డి, లకావత్‌తండా లో లావుడ్య సోమ్లా, రాములు, ధర్మాపురంలో రావుల కొండయ్య మృతి చెందగా వారి చిత్రపటాలకు దయాకర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు.

కొడకండ్ల: మండలంలోని వివిధ గ్రామాల్లోని బాధిత కుటుంబసభ్యులను సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. కొడకండ్ల, గిర్నితండ, జీబీతండ, ఏడునూతుల గ్రామాల్లో మృతుల కుటుంబసభ్యులను దయాకర్ రావు పరామర్శించారు.

పాలకుర్తి: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బీఆర్‌ఎస్ నాయకుల కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. పసునూరి నవీన్, నల్ల నాగిరెడ్డి, బొబ్బాల అశోక్ రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే ప్రజారోగ్య పరిరక్షణ

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట వేశారని విజయ డెయిరీ జిల్లా చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మంజూరు చేసిన నిధులతో ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణ పనులను గ్రామ కార్యదర్శి మధుకర్‌తో కలిసి ప్రారంభించారు.

జాగ్రత్తలు పాటించాలి



అవగాహన కల్పిస్తున్న సీఐ సత్యనారాయణరెడ్డి

జనగామ రూరల్: ప్రజలు పండుగలు, శుభ కార్యాలకు వెళ్లేటప్పుడు ఇంటిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇళ్లల్లో చోరీల నియంత్రణకు నిరంతరం పెట్రోలింగ్ చేపడుతామని సీఐ సత్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రజలు పండుగల సమయాల్లో గ్రామాలకు వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి ఆభరణాలు, డబ్బులు, బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలన్నారు. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్‌మన్‌గా నియమించుకోవాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్‌కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని, లేదా డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

బచ్చన్నపేట: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత అన్నారు. సోమవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు శ్రీవాణి, వసంత, ఉపాధ్యాయులు ఆయాలు సువర్ణ, అశ్విని గర్భిణులు, బాలింతలు పలువురు పాల్గొన్నారు.